క్లుప్తంగా

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన కర్రి పాపారాయుడు



తాడేపల్లిలో సుబ్బారెడ్డితో పాపారాయుడు తదితరులు

కపిలేశ్వరపురం (మండపేట): వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు ఆదివారం రాజ్యసభ వైఎస్సార్ సీపీ అభ్యర్థి వైవీ సుబ్బారెడ్డిని కలిశారు. మండపేట ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, జెడ్పీటీసీ కురుపూడి భవాని, ఏఎంసీ డైరెక్టర్ పలివెల సుధాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, సతీష్‌రెడ్డిలతో కలిసి ఆయన తాడేపల్లిలో సుబ్బారెడ్డిని కలిసి రాజ్య సభ సభ్యుడిగా నామినేషన్ వేస్తున్న నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ తోట పరామర్శ

కపిలేశ్వరపురం: పలు కారణాలతో విశ్రాంతి తీసుకుంటున్న అంగర గ్రామానికి చెందిన మేడేపల్లి వీరాస్వామి, మేకా సత్యనారాయణలను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆదివారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ గంగుమళ్ళ రాంబాబు, వాసంశెట్టి వాసు ఉన్నారు.

సారా తయారీ బట్టీలపై దాడులు



కోరుమిల్లిలో సారా బట్టీలపై దాడులు నిర్వహించి బెల్లపుఊటను ధ్వంసం చేస్తున్న ఎస్ఈబీ సిబ్బంది

ఆలమూరు/కపిలేశ్వరపురం: జొన్నాడ-యానాం ఏటిగట్టు వెంబడి లంక ప్రాంతాల్లో అక్రమంగా సారా తయారీ చేస్తున్న బట్టీలపై ఆలమూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) దాడులు నిర్వహించింది. స్థానిక ఎస్సై ఎ.సత్యవేణి కథనం ప్రకారం కపిలేశ్వరపురం మండలంలోని కోరుమిల్లి సమీపంలో ఏర్పాటు చేసిన బట్టీలో సారా తయారీ చేస్తున్నారనే సమగ్ర సమాచారంలో ఎస్ఈబీ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడిలో సారా బట్టీ వద్ద సిద్ధంగా ఉన్న 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీదారులు, భూయజమానుల కోసం ప్రత్యేక బృందాలను ఎస్ఈబీ ఏర్పాటు చేసింది. ఎక్కడైనా సారా తయారు చేసినా, విక్రయించినా స్థానికులు సత్వరమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్సై సత్యవేణి సూచించారు. అలాంటి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఘనంగా గంధోత్సవం



చెల్లూరులో దర్గా వద్ద గంధోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాయవరం: చెల్లూరు శివారు కృష్ణమ్మచెరువు సమీపంలో జంగిల్ పీర్‌బాబా గంధోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిస్మిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గంధోత్సవంలో ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గంధం బిందెతో గ్రామోత్సవాన్ని నిర్వహించిన అనంతరం భక్తులు దర్గాకు చేరుకుని జెండాను ఆవిష్కరించారు. పీర్‌బాబాగా ఆరాధించే చెట్టు వద్ద పుష్పాలతో అలంకరించి, నైవేద్యాలు చెల్లించారు. జంగిల్ పీర్‌బాబా దర్గా వద్ద ఆలపించిన గజల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో షేక్ భాషా, బిస్మిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ ఖలీల్, అహమ్మద్ అక్బర్‌ఖాన్, మహమ్మద్ రిజ్వాన్, సయ్యద్ సిద్దిక్, అలీషావలీ, అబ్దుల్ రియాజ్, షేక్ షరీఫ్, మహమ్మద్ హమీద్, అజ్జు, రబ్బాని, బషీర్ పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సు

రావులపాలెం: మాఘపౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ నుంచి అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్టు డీఎం కేడీఎంఎస్ కుమార్ ఆదివారం తెలిపారు. నాలుగు రోజులు యాత్రగా సూపర్ లగ్జరీ బస్సు ఈనెల 22న బయలుదేరి 25వ తేదీన తిరిగి రావులపాలెం చేరుతుందన్నారు. ప్రయాణికుల సౌకర్యం కోసం టికెట్ ధర రూ.3,200గా నిర్ణయించామన్నారు. కాణిపాకం, శ్రీపురం, అరుణాచలం, శ్రీకాళహస్తి, విజయవాడ మీదుగా రావులపాలెం చేరుతుందన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయం సంప్రదించాలని డీఎం కోరారు.

వైభవంగా వీరభద్రుని సంబరం

పి.గన్నవరం: స్థానిక గొల్లల వీధిలో గుండుబోగుల సూర్యనారాయణ స్వగృహంలో వెలసిన బాల వీరభద్రస్వామి వారి గద్దె వద్ద సోమవారం వీరభద్రస్వామి సంబరం ఘనంగా నిర్వహించారు. వీరభద్రస్వామి 5వ వార్షికోత్సవం సందర్భంగా సూర్యనారాయణ, వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో మేళతాళాలతో బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు.

కలుపుతీతలో బిజీబిజీ

- వెదజల్లు విధానంలో వరిసాగు
- దుబ్బు కట్టే దశలో పంట
- కలుపు నివారణ చర్యల్లో రైతులు



కలుపు తీస్తున్న కూలీలు

రాయవరం: ఖరీఫ్ వరినాట్లు పూర్తయి. పంట దుబ్బు కట్టే దశకు చేరుకుంది. ప్రస్తుతం రైతులు కలుపుతీసే పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వెదజల్లు విధానంలోనే రైతులు వరి సాగు చేస్తున్నారు. క్లస్టర్ పరిధిలోని మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల పరిధిలో మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం, రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల్లో 95శాతం మేర వెదజల్లు విధానంలో సాగు చేస్తున్నారు. క్లస్టర్ పరిధిలో 98 వేల ఎకరాల్లో వరిసాగు జరుగుతోంది. ప్రస్తుతం వరి దుబ్బు కట్టే దశలో ఉంది. ఈ దశలో దుబ్బుతో పాటు కలుపు కూడా పెరుగుతుంది. ఈ కలుపు తీసే పనిలో రైతులు న్నారు. కలుపు వదిలేస్తే దిగుబడిపై ప్రభావం చూపుతుంది. అందుకే అధిక ప్రాధానిమిస్తూ రైతులు కలుపు తీత పనుల్లో బిజీబిజీగా ఉన్నారు.

దుబ్బు కట్టే దశకు

బోర్లపై సాగు చేసిన చోట ఇప్పటికే వరి దుబ్బు కట్టే దశ నుంచి ఎదుగుదల దశకు చేరుకుంది. ఆలస్యంగా వరినాట్లు వేసిన వరి దుబ్బు కటే దశకు చేరుకుంది. ఇంచుమించుగా 70 శాతం వరి పంట దుబ్బు కట్టే దశలో ఉంది. వెదజల్లు విధానంలో దిగుబడులకు అవకాశం ఉన్నా.. కలుపు ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది. అది అదుపు చేస్తేనే దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయి. ప్రస్తుత సమయంలో కలుపు నివారణ చర్యలు పాటించాలని వ్యవసాయాధికారులు రైతులకు సూచిస్తున్నారు. కలుపు రకాలు, కలుపు నివారణ చర్యలు గురించి వ్యవసాయాధికారి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

కలుపు వల్ల నష్టాలివే..

- వరిలో ఊద, గరిక, తుంగ, అంతర తామర, నక్షత్ర గడ్డి, సరస్వతి ఆకు తదితర రకాల కలుపు వ్యాపిస్తుంది.
- వరిలో కలుపు నివారణ చేపట్టకపోతే ఎకరం పంటలో 12 నుంచి 50 శాతం వరకు దిగుబడి తగ్గే అవకాశం ఉంది.
- కలుపు మొక్కలు ఉంటే చేలో వేసే ఎరువులు వరి మొక్కకు అందకుండా కలుపు తినేస్తుంది.
- కలుపు వల్ల పొలంలో తెగుళ్ల అధికంగా వ్యాపిస్తాయి. పంట నాణ్యత తగ్గుతుంది.
- వరి మొక్కకు వేసిన నత్రజని, భాస్వరం, పోషకాలు కలుపు మొక్కలు లాగేసుకుంటాయి.
- కలుపు ఉన్న పొలంలో ఎరువులు వేస్తే ఎకరాకు 23 కిలోల నత్రజని, 14 కిలోల సూపర్ పాస్ఫేట్, 23 కిలోల పొటాష్ వృథా అవుతుంది.



కలుపు నివారణకు పొలంలో మందును స్ప్రే చేస్తున్న కౌలు రైతు

- కొన్ని రకాల కలుపు మొక్కల వల్ల విష పదార్థాలు భూమిలోకి చేరుతాయి
- కలుపు మొక్కలు ఉన్న పొలంలో పనిచేయడం వల్ల రైతులకు చర్మ వ్యాధులు, కళ్ల మంటలు వంటి సమస్యలువస్తాయి.
- కలుపు మొక్కలను పశువులకు గ్రాసంగా వేస్తే వాటికి కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

నివారణ చర్యలు

- విత్తనం నాటిన ఐదు రోజుల్లో వెదజల్లే డ్రమ్ సీడర్, మెషీన్లతో నాట్లు వేసిన పొలంలో విత్తనాలు వేసిన ఐదు రోజుల్లో ఎకరాకు కలుపు నివారణకు ప్రిటిలాక్లోర్+ సేఫనర్ 500 మిల్లీలీటర్ల మందును పిచికారీ చేయాలి. లేదా బ్యూటాక్లోర్+ సేఫనర్ 1250 మిల్లీలీటర్ల లేదా అక్సాడయార్జిల్ 35 గ్రాముల పొడి మందును అరలీటరు నీరు, 25కిలోల పొడి ఇసుకలో కలిపి పొలంలో చల్లుకోవాలి. వెదజల్లు, డ్రమ్‌సీడర్ పద్ధతిలో నేరుగా విత్తనాలు చల్లడం వల్ల విత్తనంతో పాటు పొలంలో కలుపు మొక్కలు పెరుగుతాయి. కాబట్టి పై పద్ధతుల్లో నాట్లు వేసిన పొలంలో కలుపు నివారణ చర్యలు సకాలంలో చేపట్టాలి.

20–25 రోజుల్లో..

విత్తిన 20–25 రోజుల్లో ఊద ఎక్కువగా ఉంటే సైహలో ఫాప్ బ్యుటైల్ ఎకరాకు 400మిల్లీలీటర్ల మందు పిచికారీ చేయాలి. గడ్డిజాతి మొక్కలు ఎక్కువగా ఉంటే బిస్‌పైరిబ్యాక్ సోడియం 100మిల్లీలీటర్ల లేదా వెడల్పాటి కలుపు మొక్కలు ఉంటే 2, 4–డీ సోడియం లవణం 500 గ్రాముల లీటరు నీటికి 2.5 గ్రాముల కలిపి ఎకరాకు 200 లీటర్ల మందు పిచికారీ చేయాలి. కలుపు మరింత ఏపుగా పెరిగిపోతే కూలీలను పెట్టి తొలగించాలి.

> **పెట్టుబడి వృథా కాకుండా..**
>
> 
>
> పొలంలో కలుపు ఉండగా ఎట్టి పరిస్థితుల్లో ఎరువులు వేయకూడదు. కలుపు ఉన్నప్పుడు వేసిన ఎరువులు వరి మొక్కకంటే కలుపు మొక్కలు ఎక్కువగా తీసుకోవడంతో పంటకు ఎక్కువగా నష్టం కలగడంతో పాటు రైతులు పెట్టిన పెట్టుబడి వృథా అవుతుంది.
>
> – కొప్పిశెట్టి ప్రభాకర్, మండల వ్యవసాయాధికారి, రాయవరం

డీఎస్పీగా రామకృష్ణ



మంత్రి వేణును మర్యాద పూర్వకంగా కలిసిన డీఎస్పీ రామకృష్ణ



కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్‌ను మర్యాద పూర్వకంగా కలసిన డీఎస్పీ రామకృష్ణ

రామచంద్రపురం: రామచంద్రపురం సబ్ డివిజినల్ పోలీస్ అధికారిగా బి.రామకృష్ణ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాజమహేంద్రవరం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. డీఎస్పీ రామకృష్ణ రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్‌లను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలను అందించారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన యువకులు, మహిళలు

స్వాగతం పలికిన ఎమ్మెల్సీ తోట



ఏడిద కొత్తూరులో పార్టీలో చేరినవారితో ఎమ్మెల్సీ తోట

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం ఏడిద కొత్తూరుకు చెందిన టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 60 మంది యువకులు, మహిళలు వైఎస్సార్ సీపీలో చేరారు. కొత్తూరులో శనివారం రాత్రి ఏడిద గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం సమక్షంలో జరిగిన కార్యక్రమంలో చేరిన వారికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పార్టీ కండువాలను కప్పి సాదరంగా స్వాగతం పలికారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పాలన, నియోజకవర్గంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న తీరుకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు యువకులు చెప్పారు. పార్టీలో చేరిన వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని ఎమ్మెల్సీ తోట అన్నారు. ప్రజా క్షేత్రంలో సంక్షేమాన్ని అందరికీ అందేలా కృషి చేయడం ద్వారా ప్రజల మన్ననలను పొందుతారని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కురుపూడి భవాని, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు చోడే శ్రీకృష్ణ, కురుపూడి రాంబాబు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పలివెల సుధాకర్, నాయకులు వాసిరెడ్డి అర్జున్, రామిశెట్టి శ్రీహరి, తాతపూడి రాజేష్, తణుకు అశోక్ పాల్గొన్నారు.

బౌద్ధ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాంబాబు తదితరులు

రామచంద్రపురం: ఈనెల 25, 26 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే 11వ బౌద్ధ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాంబాబు పిలుపునిచ్చారు. స్థానిక చెలికాని రామారావు స్మారక భవనంలో ఏర్పాటు చేసిన బీఎస్ఐ సమావేశానికి అధ్యక్షత వహించి రాంబాబు మాట్లాడుతూ భారతీయ ధార్మిక భావనలో బుద్ధుని బోధలు అత్యున్నతమైనవని అన్నారు. బౌద్ధ వైభవాన్ని పునరుద్ధరించాలన్న ధ్యేయంతో ఈ మహా సమ్మేళనాలను జరుపుకొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు రాష్ట్ర బీఎస్ఐ న్యాయ సలహాదారుడు కె.భరత్‌కుమార్ మాట్లాడుతూ బౌద్ధం ప్రజ్ఞ, కరుణ, సమతలను బోధిస్తోందని ఈ మూడు సిద్ధాంతాలు నేటి ప్రపంచానికి అత్యవసరమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ తెలిపారన్నారు. అనంతరం బౌద్ధ సమ్మేళన కరపత్రాన్ని, భారతదేశ జాతీయ చిహ్నాలు–బౌద్ధం అనే క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీ మోహన్, వెంకటరమణ, ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, యడ్ల కుటుంబరావు, బీఎస్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్‌గా తొగరు మూర్తి



రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్‌గా కార్యదర్శి డాక్టర్ శర్మ నుంచి ధ్రువీకరణ పత్రాలను అందుకుంటున్న మూర్తి

రామచంద్రపురం: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్‌గా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు తనను నియమించినట్లు తొగరు మూర్తి తెలిపారు. ఈ మేరకు ఆదివారం మూర్తి పట్టణంలో విలేకరుల సమావేశంలో మూర్తి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పీఎస్ శర్మ లైఫ్ మెంబర్ షిప్ కార్డు, ధ్రువీకరణ పత్రాలను అందజేశారని తెలిపారు. రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభ ఉండి ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకోలేని ఎంతోమంది యువతీ యువకులకు తాను ఆర్థికంగా అండగా ఉండి చదివించానని, వందలాది మంది విద్యార్థులకు వారి భవిష్యత్తుకు ఉపయోగపడే అనేక పుస్తకాలను అందజేశానన్నారు. బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నియోజవర్గంలో 1989 నుంచి నేటి వరకు గర్భిణీ స్త్రీలకు, రోగులకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్‌లో ఆపరేషన్ సమయంలో రక్తం కావాలని డాక్టర్ల సూచన మేరకు స్వచ్ఛందంగా రక్తాన్ని అందించి వందలాది మందిని కాపాడానని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు, కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్, నిడదవోలు డేవిడ్ ఐ బ్యాంక్‌లకు 22 నేత్రాలను అందించానని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడిగా పేదలకు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది సహకారంతో కృషి చేస్తున్నానని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 2001 నుంచి కాలేజీలు, హైస్కూళ్లలో కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో విద్యార్థులకు చైతన్య ఉచిత యోగా శిక్షణా సంస్థ గురువుగా సూర్య నమస్కారాలు, యోగాసనాలను ఉచితంగా నేర్పుతూ దేశ సంస్కృతీ సంప్రదాయాలు గురించి తెలియజేస్తున్నానన్నారు. జిల్లాకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ ఉంటారని, రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్‌గా సమాజంలోని పేదలకు, ఆపదలో ఉన్నవారికి మరింత సేవ చేసుకునే అవకాశం కలిగిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తన సేవలను గుర్తించి లైఫ్ మెంబర్‌గా అవకాశం కల్పించిన రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులకు ఈ సందర్భంగా మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఏరియా హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరభద్రుడు, శ్రీ సత్యమూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు తాడాల సత్యనారాయణ, గుబ్బల శ్రీనివాస్, డాక్టర్ సునీత, డాక్టర్ చక్రధర్, డాక్టర్ మోహన్ తదితరులు తొగరు మూర్తిని అభినందించారు.

స్పందించిన మనసులు.. మురిసిన మానవత్వం..

- కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం
- రూ.2.88 లక్షల సాయమందించిన సోమేశ్వరం వాసి



దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న శివ, అతని స్నేహ బృందం

రాయవరం: ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ థెరిస్సా సూక్తిని స్ఫూర్తిగా తీసుకున్న ఆ యువకుడు కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటున్నాడు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి తాను ఆర్థికంగా సాయం చేయడంతో పాటు, పలువురు వ్యక్తుల నుంచి సేకరించిన రూ.2.88 లక్షలను బాధిత కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. రాజమహేంద్రవరం పట్టణానికి చెందిన ఇళ్ల దుర్గాప్రసాద్‌కు రాయవరం మండలం సోమేశ్వరం గ్రామానికి చెందిన వీరవేణితో వివాహం జరిగింది. దుర్గాప్రసాద్ జీవనోపాధి నిమిత్తం సోమేశ్వరం గ్రామానికి వచ్చి ఆటో మెకానిక్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే ఇటీవల దురదృష్టవశాత్తు దుర్గాప్రసాద్ రెండు కిడ్నీలు పాడయ్యాయి. డయాలసిస్ స్టేజ్‌లో ఉంటూ చికిత్స పొందుతున్న దుర్గాప్రసాద్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన గుత్తుల శివ అనారోగ్యంతో ఉన్న దుర్గాప్రసాద్ కోసం జోలె పట్టాడు. మిత్రులు, తెలిసిన వారి ద్వారా ఆర్థిక సాయమడిగాడు. తద్వారా వచ్చిన రూ.2,88,909 చెక్కును దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రస్తుతం దుర్గాప్రసాద్‌కు రాజమహేంద్రవరంలో వైద్యసేవలు పొందుతున్నాడు.

సొసైటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి



సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఏడుకొండలు

కె.గంగవరం: సొసైటీ అభివృద్ధే ధ్యేయంగా అధ్యక్షుడు సాదే ఏడుకొండలు, ఇతర సభ్యులు పని చేయాలని వైఎస్సార్ సీపీ రామచంద్రపురం కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. మండలంలోని అముజూరులో నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఏడుకొండలు ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యప్రకాష్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి షెడ్యూల్ కులాలకు రిజర్వేషన్లు అమలు చేశారని దానిలో భాగంగానే మొట్టమొదటిగా అముజూరు సొసైటీకి ఎస్సీ వర్గానికి చెందిన ఏడుకొండలు అధ్యక్షుడయ్యాడన్నారు. ఆయన తీసుకువచ్చిన మార్పుతోనే చాలా చోట్ల బలహీన వర్గాలకు పదవులు దక్కాయని సూచించారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అధ్యక్షుడు ఏడుకొండలు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి, రైతు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానన్నారు. సర్పంచ్ నానాపరకు కళ్యాణి, ఎంపీటీసీ నీతిపూడి మధుబాల, మాజీ సొసైటీ అధ్యక్షులు చిట్టూరి చిన్ని, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు వల్లభరెడ్డి చిన్ని, కపిల్, వాసంశెట్టి సూరిబాబు, పట్టా రాజేష్, గన్నిబాబు, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం



అర్తమూరులో ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న అన్నపూర్ణ, విజయభాస్కరరెడ్డి దంపతులు

కపిలేశ్వరపురం (మండపేట): పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తోన్నారని అర్తమూరు సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మాజీ వైస్ మండలాధ్యక్షులు విజయభాస్కరరెడ్డి దంపతులు అన్నారు. గ్రామ సచివాలయంలో ఆదివారం లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మండ సుమలత, పీఏసీఎస్ చైర్మన్ కొవ్వూరి నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువనేతలు గొలుగూరి సందీప్‌రెడ్డి, చిర్ల జయరామిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు తేతలి భూపతిరెడ్డి, తేతలి రాజారెడ్డి, నల్లమిల్లి రామచంద్రారెడ్డి, నాయకులు మండ గోవిందరెడ్డి పాల్గొన్నారు.

నేడు పట్టణంలో గడప గడపకూ..

రామచంద్రపురం: పట్టణంలోని ఐదో సచివాలయం పరిధిలో 10, 11, 12, 13 వార్డుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రతినిధి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ పాల్గొనే ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గృహసారథులు, వలంటీర్లు సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు సత్కారం



కాపవరంలో క్రీడాకారులకు మెమెంటోలు అందిస్తున్న కోఆర్డినేటర్ సూర్యప్రకాశ్

రామచంద్రపురం రూరల్: మండలంలోని కాపవరం గ్రామ సచివాలయం నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులను ఆదివారం రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ ఘనంగా సత్కరించారు. గ్రామ ఎంపీటీసీ రెడ్నం సతీష్ ఆధ్వర్యంలో సర్పంచ్ యనమదల మంగాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సూర్యప్రకాశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతీ యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు, క్రీడా నైపుణ్యాలను పెంచుకునేలా ప్రోత్సహించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేశారన్నారు. గ్రామంలోని యువతీ యువకుల్లో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించడానికి కృషి చేస్తున్న ఎంపీటీసీ రెడ్నం సతీష్‌ని ప్రత్యేకంగా అభినందించారు. సచివాలయ పరిధిలోని కాపవరం, తాడేపల్లి గ్రామాల నుంచి పోటీల్లో పాల్గొని ఖోఖోలో మూడో స్థానం సాధించిన పురుషుల జట్టును, అదే విధంగా వివిధ క్రీడాంశాల్లో పాల్గొన్న 72 మందికి సూర్యప్రకాశ్ చేతుల మీదుగా మెమెంటోలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొల్లపు రాజేశ్వరి, జిల్లా టెలికం అడ్వైజరీ బోర్డు మెంబర్ పోలినాటి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గీసాల శతకోటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు జువ్వల సూరమ్మ, గీసాల సత్యనారాయణ, వార్డు సభ్యులు సామాని జయలక్ష్మి, గీసాల రాజరాజేశ్వరి, గంధం సత్యవతి, క్రీడాకారులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

దాత సహకారంతో అదనపు భవనాలు



ఆసుపత్రిలో అదనపు భవనం శంకుస్థాపనకు హాజరైన ఎమ్మెల్సీ తోట, ఎమ్మెల్యే వేగుళ్ల

కపిలేశ్వరపురం: అంగర గ్రామానికి చెందిన బలుసు రుద్రయ్య మెమోరియల్ ట్రస్ట్ గ్రామంలోని పీహెచ్‌సీలో అదనపు భవన నిర్మాణానికి ముందుకొచ్చింది. నిర్మాణ పనుల భూమి పూజను ఆదివారం దాతలు, పీహెచ్‌సీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పీహెచ్‌సీ ఆవరణలో గ్రామానికి చెందిన దాత బలుసు సుబ్బారావు, వసుంధర దంపతుల పేరున ప్రత్యేక బ్లాకు నిర్మాణానికి రూ.50 లక్షల రూపాయల విరాళం అందజేశారు. విద్య, వైద్యం రంగాల్లో సొంతూరు పేద, మధ్య తరగతి ప్రజలకు సేవ చేసేందుకు ముందుకొచ్చిన ట్రస్టు నిర్వాహకులను ఎమ్మెల్సీ తోట అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి బలుసు జానికిరామయ్య, జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, అంగర, పడమరఖండ్రిక గ్రామాల సర్పంచులు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, మాజీ సర్పంచ్ సంకాబత్తుల స్వామికాపు, ఉప సర్పంచ్ యర్రా వీరన్నబాబు, సచివాలయ కన్వీనర్ పాలింగి శ్రీనివాస్, సేవాదళ్ కన్వీనర్ పాలింగి కిశోర్, చేనేత సంఘం చైర్మన్ గుడిమెట్ల శివరామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు పెద్దింశెట్టి రామస్వామి, తిరునాతి వెంకటేశ్వరరావు, పసలపూడి శ్రీనివాస్, పెద్దింశెట్టి అశిరిబాబు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ బూత్‌లు తనిఖీ చేస్తున్న ఎల్లారావు

రాయవరం: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మండపేట నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి డీవీఎస్ ఎల్లారావు ఆదివారం తనిఖీ చేశారు. మండలంలోని వెదురుపాక, వి.సావరం, నదురుబాద, చెల్లూరు, వెంటూరు, కురకాళ్లపల్లి, కూర్మాపురం గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా? లేదా? అనే అంశాలపై ఆరా తీశారు. తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలతో పాటుగా, దివ్యాంగులు ఓటు వేసేందుకు అనువుగా ర్యాంపులు ఉన్నాయా? లేదా అనే అంశాలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మండపేట ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దారు మెహర్‌బాబా, ఆర్ఐ పంపన రామారావు, బూత్ లెవల్ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

బీజేపీ పల్లెకు పోదాం కార్యక్రమాలు

కపిలేశ్వరపురం: ప్రధాని మోదీ పిలుపు మేరకు గావ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని మండపేట మండలంలోని తాపేశ్వరం, పేకేటిపాకలు, మండల కేంద్రమైన కపిలేశ్వరపురం, తాతపూడి గ్రామాల్లో ఇంటింటా పర్యటించారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి వీవీసాయిరామ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, నాయకులు రాయి వీర్రాజు, నామాల శ్రీనివాస్, శివ ప్రసాద్, బొక్కా రాంబాబు నివాసితులకు కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు.